# ఇండియన్ పాలిటీ

## సుప్రీంకోర్టు అధికారాలు

**1.** సుప్రీంకోర్టుకు వచ్చిన ప్రసిద్ధ వ్యాజ్యాల్లో ఆస్తి హక్కుతో సంబంధంలేనిది?

1) ఎ.కె.గోపాలన్ Vs కేరళ రాష్ట్రం 2) గోలక్‌నాథ్ కేసు
3) కేశవానంద భారతి కేసు 4) మినర్వామిల్స్ కేసు

**2.** కింది రాజ్యాంగ పరిహారాల్లో దేనికి ఆజ్ఞ అని అర్థం?

1) ప్రొహిబిషన్ 2) మాండమస్ 3) సెర్షియోరరీ 4) కోవారెంటో

**3.** ఒక వ్యక్తి నిర్బంధం చట్టబద్ధమైందా లేదా అని విచారించడానికి ప్రభుత్వం అమలు చేసే న్యాయబద్ధమైన పరిహారం ఏది?

1) హెబియస్ కార్పస్ 2) సెర్షియోరరి 3) మాండమస్ 4) కోవారెంటో

**4.** భారత రాజ్యాంగంపై చివరి వ్యాఖ్య చేసే అధికారం ఎవరికి ఉంది?

1) రాష్ట్రపతి 2) లోక్‌సభ స్పీకర్ 3) పార్లమెంటు 4) సుప్రీంకోర్టు

**5.** ఒక వ్యక్తి ప్రాథమిక హక్కుల ఉల్లంఘనపై రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ కింద సుప్రీంకోర్టులో అప్పీల్ చేయవచ్చు?

1) ఆర్టికల్ 13 2) ఆర్టికల్ 14 3) ఆర్టికల్ 32 4) ఆర్టికల్ 34

**6.** కోవారెంటో అంటే ఏమిటి?

1) బందీ ప్రత్యక్ష 2) అధికార పృచ్ఛ 3) పరమాదేశం 4) ఉత్ప్రేషణ

**7.** భారత ప్రభుత్వ ప్రధాన న్యాయశాఖాధికారి ఎవరు?

1) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి 2) కేంద్ర న్యాయశాఖామంత్రి
3) అటార్నీ జనరల్ ఆఫ్ ఇండియా 4) న్యాయశాఖ కార్యదర్శి

**8.** రూల్ ఆఫ్ లా (న్యాయబద్ధత) అంటే ఏమిటి?

1) చట్టానికి ఎవరూ అతీతులు కారు 2) చట్టం ముందు అందరూ సమానులే
3) రాజ్యాంగబద్ధ ప్రభుత్వం 4) పార్లమెంటు సర్వాధికారి

**9.** సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులు కావడానికి కావాల్సిన అర్హత?

1) హైకోర్టులో 5 సంవత్సరాలు న్యాయమూర్తిగా లేదా హైకోర్టులో 10 సంవత్సరాలు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.
2) హైకోర్టులో 5 సంవత్సరాలు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.
3) సుప్రీంకోర్టులో 10 సంవత్సరాలు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.
4) న్యాయశాస్త్రంలో పీహెచ్.డి. పట్టా ఉండాలి.

**10.** భారతదేశ సుప్రీంకోర్టు జడ్జి పదవీ విరమణ వయసు?

1) 58 సంవత్సరాలు 2) 60 సంవత్సరాలు
3) 63 సంవత్సరాలు 4) 65 సంవత్సరాలు

**11.** భారత రాజ్యాంగంలో ఏ అధికరణం సుప్రీంకోర్టుకు తాను ఇచ్చిన తీర్పును లేదా ఉత్తర్వును సమీక్షించే అధికారాన్ని ఇస్తుంది?

1) 130వ అధికరణం 2) 137వ అధికరణం
3) 138వ అధికరణం 4) 139వ అధికరణం

**12.** సుప్రీంకోర్టు సమావేశాలు న్యూదిల్లీలో జరుగుతాయి. కానీ, ఇతర ప్రదేశాల్లో జరగాలంటే....

1) సుప్రీంకోర్టు న్యాయమూర్తుల్లో ఎక్కువమంది అంగీకారం అవసరం

2) రాష్ట్రపతి ఆమోదించాలి

3) పార్లమెంటు ఆమోదించాలి

4) ఒక రాష్ట్ర శాసనసభ కోరికపై

**13.** కిందివాటిలో 'మేము ఆదేశిస్తున్నాం' అనే అర్థాన్నిఇచ్చేది .......

1) బందీ హాజరు ఉత్తర్వు 2) మాండమస్

3) అధికార పృచ్ఛ 4) సెర్షియోరరీ

**14.** పని నిలుపుదల కోసం ఉద్దేశించిన రిట్ ఏది?

1) హెబియస్ కార్పస్ 2) కోవారెంటో

3) ఇన్‌జెంక్షన్ 4) సెర్షియోరరీ

**15.** ఒక అధికారి న్యాయ బాధ్యతల నిర్వహణకు కోర్టులు జారీచేసే రిట్ ఏది?

1) మాండమస్ 2) ప్రొహిబిషన్

3) కోవారెంటో 4) హెబియస్ కార్పస్

**16.** ఇండియన్ పీనల్ కోడ్‌ను ఎప్పుడు రూపొందించారు?

1) 1952 2) 1860 3) 1956 4) 1975

**17.** రాష్ట్రపతి లేదా ఉపరాష్ట్రపతి అందుబాటులో లేనప్పుడు ఆ పదవీ బాధ్యతలను ఎవరు నిర్వహిస్తారు?

1) అటార్నీ జనరల్ ఆఫ్ ఇండియా 2) అందరి కంటే సీనియర్ గవర్నర్

3) ప్రధానమంత్రి 4) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

**18.** తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎవరు (తొలిసారిగా)?

1) మహమ్మద్ హిదయతుల్లా 2) కె.ఎం. నాగేశ్

3) జాకీర్ హుస్సేన్ 4) పతంజలి శాస్త్రి

**19.** న్యాయమూర్తుల పదవీ విరమణ వయసుకు సంబంధించి కిందివాటిలో వాస్తవం కానిదేది?

1) సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు 65 సంవత్సరాలు

2) హైకోర్టు న్యాయమూర్తులకు 62 సంవత్సరాలు

3) హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు 65 సంవత్సరాలు

4) సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు, హైకోర్టు న్యాయమూర్తులకు పదవీ విరమణ వయసులో తేడాలున్నాయి.

**20.** భారతదేశ న్యాయస్థానాల్లో రిట్లను జారీచేసే అధికార పరిధి ఏ కోర్టుకు ఉంది?

1) సెషన్స్ న్యాయస్థానాలు 2) హైకోర్టులు మాత్రమే

3) సుప్రీంకోర్టు మాత్రమే 4) సుప్రీంకోర్టు, హైకోర్టులు

**21.** మాండమస్ రిట్ ఎవరి విషయంలో గ్యారంటీ ఇవ్వలేదు?

1) ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి 2) లోక్‌సభ స్పీకర్

3) రాష్ట్రపతి, గవర్నర్ 4) యు.పి.ఎస్.సి. ఛైర్మన్

**22.** భారత సుప్రీంకోర్టు సలహా ......

1) రాష్ట్రపతి, ఇతర సబార్డినేట్ కోర్టులను బద్ధులను చేస్తుంది.

2) రాష్ట్రపతి మినహా ఇతర దిగువ న్యాయస్థానాలను బద్ధులను చేస్తుంది.

3) రాష్ట్రపతిని బద్ధుడను చేస్తుంది కానీ, ఇతర దిగువ న్యాయస్థానాలను బద్ధులను చేయదు.

4) రాష్ట్రపతిని లేదా ఇతర న్యాయస్థానాలను బద్ధులను చేయదు

**23.** భారత సుప్రీంకోర్టు ఒక చట్టానికి లేదా వాస్తవానికి సంబంధించి భారత రాష్ట్రపతికి కింది ఏ ప్రాతిపదికన సలహా ఇస్తుంది?

ఎ) ప్రజాహితం కలిగిన ఏ అంశంపైనైనా సొంతంగా సలహా ఇస్తుంది.

బి) రాష్ట్రపతి కోరితేనే సలహా ఇస్తుంది.

సి) పౌరుల ప్రాథమిక హక్కులకి సంబంధించిన అంశాలపై మాత్రమే సలహా ఇస్తుంది.

పై వ్యాఖ్యల్లో సరైనవి?

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే 3) సి మాత్రమే 4) ఎ, సి

**24.** ఏపిస్టోలరీ జ్యూరిస్‌డిక్షన్ అంటే?

1) పిటిషన్ లేకుండా సుమోటో పద్ధతిలో చర్య తీసుకునే అధికారం

2) న్యాయస్థాన విధానంలో సడలింపు

3) రిట్ పిటిషన్‌ల పరిధి పెంపు

4) రాజ్యాంగ ధర్మాసనానికి కేసును బదిలీ చేయడం

**25.** సుప్రీంకోర్టు రాష్ట్రపతికి కింది ఏ సందర్భాల్లో సలహా ఇస్తుంది?

1) తనంతట తానుగా

2) రాష్ట్రపతి కోరినప్పుడు

3) పౌరుల ప్రాథమిక హక్కులకు సంబంధించి

4) భారతదేశ సమగ్రత, సార్వభౌమత్వానికి భంగం కలిగినప్పుడు

**26.** సుప్రీంకోర్టు సలహాపూర్వక అధికార పరిధికి సంబంధించిన కింది వాక్యాలను పరిశీలించండి.

ఎ) భారత రాష్ట్రపతి వాస్తవ శాసనానికి సంబంధించి సుప్రీంకోర్టును సలహా కోరవచ్చు.

బి) సుప్రీంకోర్టు వాస్తవ అధికార పరిధి నుంచి మినహాయించిన రాజ్యాంగపూర్వ ఒప్పందాల వల్ల తలెత్తిన వివాదాల గురించి కూడా రాష్ట్రపతి సుప్రీంకోర్టును సంప్రదించవచ్చు.

సి) సుప్రీంకోర్టు ఇచ్చిన సలహాలకు రాష్ట్రపతి కట్టుబడి ఉండాలి.

పైవాక్యాల్లో సరైనవి ఏవి?

1) ఎ, బి 2) బి, సి 3) ఎ, సి 4) సి మాత్రమే

**27.** భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను ఏ విధంగా పెంచవచ్చు?

1) రాష్ట్రపతి అనుమతితో 2) పార్లమెంటు చట్టంతో

3) రాజ్యాంగ సవరణ ద్వారా 4) సుప్రీం కోర్టు సలహా మేరకు

**28.** సివిల్ విషయాల్లో హైకోర్టుల నుంచి వచ్చే అప్పీళ్లపై విచారించే సుప్రీంకోర్టు అప్పిలేట్ అధికారం దేనికి సంబంధించిందై ఉండాలి?

1) చట్టానికి సంబంధించిన క్లిష్ట ప్రశ్నలు 2) చట్ట ప్రశ్నలు

3) వాస్తవ ప్రశ్నలు 4) చట్ట వాస్తవాల మిశ్రమ ప్రశ్నలు

**29.** కిందివాటిని జతపరచండి.

| జాబితా – 1 | జాబితా – 2 |
|---|---|
| i) రాష్ట్రపతి | a) సమాచారాన్ని రహస్యంగా ఉంచడం |
| ii) సుప్రీంకోర్టు న్యాయమూర్తి | b) విశ్వాసంగా విధులను నిర్వహించడం |
| iii) పార్లమెంటు సభ్యులు | c) రాజ్యాంగంపై నమ్మకం ఉండి, బద్ధులై ఉండటం |
| iv) కేంద్రమంత్రి | d) రాజ్యాంగం, చట్టాన్ని పరిరక్షించడం |

1) i-c, ii-d, iii-a, iv-b 2) i-d, ii-c, iii-b, iv-a

3) i-c, ii-d, iii-b, iv-a 4) i-d, ii-c, iii-a, iv-b

**30.** సుప్రీంకోర్టు లేదా హైకోర్టు జారీచేసే నిషేధ ఆదేశం ఏది?

1) మద్యం ఉత్పత్తి, వినియోగాలను ప్రభావితం చేస్తుంది.

2) ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టు చేయడాన్ని నిషేధిస్తుంది

3) నిర్ణీత చర్యను తీసుకోవడం నుంచి పాలనాధికారిని నిరోధిస్తుంది

4) కేసు విషయంలో ముందుకు సాగడం నుంచి క్వాజి జ్యుడీషియల్ సంస్థను నిషేధిస్తుంది

**31.** సుప్రీంకోర్టు రిట్ జారీచేయడం ద్వారా ప్రతివాది తానుంటున్న పదవికి లేదా తాను చెలాయిస్తున్న ప్రత్యేక అధికారానికి అర్హుడు కాదని తెలిపే రిట్‌ను ఏమంటారు?

1) హెబియస్ కార్పస్ 2) ప్రొహిబిషన్ 3) కోవారెంటో 4) సెర్షియోరరీ

**32.** కేంద్ర, రాష్ట్రాల మధ్య వివాదాలను పరిష్కరించే సుప్రీంకోర్టు అధికారం ఏ పరిధి కిందకి వస్తుంది?

1) సలహా పరిధి 2) అప్పీలేట్ పరిధి

3) ప్రాథమిక అధికార పరిధి 4) రాజ్యాంగ పరిధి

**33.** కిందివాటిలో నేరుగా భారత సుప్రీంకోర్టు అప్పీలేట్ అధికార పరిధికి సంబంధించింది ఏది?

1) సివిల్, క్రిమినల్, రాజ్యాంగపరమైన కేసుల్లో చేసిన అప్పీళ్లు

2) రాజ్యాంగపరమైన కేసుల్లో చేసిన అప్పీళ్లు

3) కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య వివాదాల పరిష్కారం

4) రాష్ట్రాల మధ్య వివాదాల పరిష్కారం

**34.** కిందివాటిలో సుప్రీంకోర్టు సలహా పరిధికి సంబంధించి సరైంది ఏది?

ఎ) రాష్ట్రపతి సుప్రీంకోర్టుకు ఏ అంశాన్నైనా సలహా కోసం పంపినట్లయితే తప్పనిసరిగా తన అభిప్రాయాన్ని తెలియజేయాలి.

బి) సుప్రీంకోర్టు పంపిన ఏ అంశంమీదైనా ఆ కోర్టు పూర్తి బెంచ్ తీర్పు ఇస్తుంది.

సి) సుప్రీంకోర్టు సలహా పరిధిలోని అంశాలపై వెలిబుచ్చిన అభిప్రాయాలను ప్రభుత్వం తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం లేదు.

డి) సుప్రీంకోర్టు సలహాకు ఒకసారి ఒక అంశం కంటే ఎక్కువ పంపకూడదు.

1) ఎ, బి 2) ఎ, సి 3) బి, సి 4) బి, డి

**35.** కిందివాటిలో ఏది సుప్రీంకోర్టు, హైకోర్టుల పరిధిలోకి వస్తుంది?

1) కేంద్ర, రాష్ట్రాల మధ్య పరిష్కారం 2) రాష్ట్రాల మధ్య వివాదం

3) ప్రాథమిక హక్కుల వివాదం 4) రాజ్యాంగాన్ని అతిక్రమించకుండా చూడటం

**36.** సుప్రీంకోర్టు న్యాయమూర్తులను ఎవరు నియమిస్తారు?

1) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి ప్రధానమంత్రి నియమిస్తాడు.

2) ప్రధానమంత్రిని సంప్రదించి రాష్ట్రపతి నియమిస్తాడు.

3) రాష్ట్రపతిని సంప్రదించి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నియమిస్తాడు.

4) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సంప్రదించి రాష్ట్రపతి నియమిస్తాడు.

**జవాబులు**

1-1; 2-2; 3-1; 4-4; 5-3; 6-2; 7-3; 8-2; 9-1; 10-4; 11-2; 12-2; 13-2; 14-4; 15-1; 16-2; 17-4; 18-1; 19-3; 20-4; 21-3; 22-2; 23-2; 24-1; 25-2; 26-1; 27-2; 28-1; 29-2; 30-4; 31-3; 32-3; 33-1; 34-3; 35-3; 36-4.

**రచయిత: షేక్ పీర్ సాహెబ్**

www.eenadupratibha.net
www.eenadupratibha.net